

DBRC
Dalit Bahujan Resource Centre

అణగారిన వర్గాల
సాధికారతే ధ్యేయంగా..

మానవ గౌరవం !

సామాజిక న్యాయం !!

సామాజిక ప్రజాస్వామ్యం !!!

# వార్షిక నివేదిక-2024

## డిబిఆర్‌సి ముఖ్య కార్యక్రమాలు @ 2024

### మహిళలు

- క్షేత్రస్థాయి మహిళా నాయకుల రాష్ట్ర సదస్సును 200 మందితో నిర్వహించి గుర్తించిన 25 మంది మహిళా నాయకులను అవార్డులతో సత్కరించడం జరిగింది.
- మహిళా రక్షణ చట్టాలపై 6 జిల్లాల్లో నిర్వహించిన శిక్షణా శిబిరాల్లో 460 మంది పాల్గొన్నారు.
- ఆర్థిక అక్షరాస్యత, మహిళల రాజ్యాంగ హక్కులు, ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలు మొదలైన అంశాలపై విడతల వారీగా నిర్వహించిన గ్రామ/మండల స్థాయి సదస్సుల ద్వారా 1600 మందికి అవగాహన కల్పించాము.
- ప్రభుత్వ పథకాలను పొందడంలో దళిత గిరిజన మహిళలు ఎదుర్కొంటున్న అవరోధాలను అధిగమించేందుకు 6 జిల్లాల్లో జిల్లా స్థాయి ప్రభుత్వ అధికారులతో నిర్వహించిన ముఖాముఖి సదస్సులో 600 మంది పాల్గొన్నారు.

### రైతులు

- పంట సాగుదారుల చట్టాలపై 20 మండలాల్లోని 100 గ్రామాల్లో విస్తృతంగా నిర్వహించిన ప్రచారం ద్వారా సుమారు 3 వేల మంది రైతులు/కౌలు రైతులకు అవగాహన కల్పించి 342 మందిచేత కార్డుల కొరకు దరఖాస్తులు చేయించడం జరిగింది.
- టార్గెట్ గ్రామాల్లో కృషి విజ్ఞాన కేంద్రాల సహకారంతో 780 మందికి సుస్థిర వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించడం జరిగింది.
- 4జిల్లాల్లోని 200 మంది చిన్న, సన్నకారు రైతులకు ఆదర్శ వ్యవసాయ క్షేత్రాలు మరియు కృషి విజ్ఞాన కేంద్రాలకు తీసుకువెళ్ళి నూతన వంగడాలు, వ్యవసాయ పద్ధతులు మరియు తీసుకొనవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరిగింది.



### బడ్జెట్

- దళిత, గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కొరకు పనిచేస్తున్న వివిధ సంఘాలు/సంస్థలు, ప్రజాప్రతినిధులు మరియు 250 మంది కార్యకర్తలతో చర్చించి రాష్ట్ర బడ్జెట్‌లో దళిత, గిరిజనులకు అవసరమైన కార్యక్రమాలకు సంబంధించిన ప్రతిపాదనలను తయారు చేయడమైనది.
- బడ్జెట్‌కు సంబంధించిన ప్రతిపాదనలను రాష్ట్ర క్యాబినెట్ లోని




బాలల విజ్ఞాన కేంద్రంలోని బాల, బాలికలు

5 గురు మంత్రులకు, 45 మంది శాసన సభ్యులను ప్రత్యక్షంగా అందజేయడమైనది.

## వేస్ట్ పిక్కర్లు

- వేస్ట్ పిక్కర్లను వడ్డీ వ్యాపారుల బారి నుండి రక్షించి వారిని లోపేతం చేసేందుకు ఏర్పాటు చేసిన కోఆపరేటివ్ సొసైటి ఆధ్వర్యంలో వారు సేకరించిన వేస్టుకు మెరుగైన ధర ఇచ్చేందుకు మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్ (M.R.F.) ను ఏర్పాటు చేసి 400 మంది వేస్టు పిక్కర్ల నుండి వేస్టును కొనడం జరుగుతున్నది.
- వేస్ట్ పిక్కర్లకు ఆరోగ్యం, పరిశుభ్రత, బాల్య వివాహాలు, విద్యా చైతన్యం తదితర అంశాలపై ప్రాంతాల వారీగా సమావేశాలు నిర్వహించి 2 వేల కుటుంబాలకు అవగాహన కల్పించడమైనది.
- వేస్ట్ పిక్కర్ల జీవనోపాధులను మెరుగుపర్చేందుకు మరియు వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించేందుకు 250 మందికి 3 చక్రాల రిక్షా బండ్లు మరియు 4 చక్రాల తోపుడు బండ్లను ఉచితంగా అందజేయడమైనది.

## బాలలు

- ఊరికి దూరంగా మారుమూల ప్రాంతాల్లో గుడారాలు వేసుకుని జీవిస్తున్న కుటుంబాలకు చెందిన బాల, బాలికలకు విద్యాబుద్ధులు నేర్పించేందుకు 6 జిల్లాల్లో 54 బాలల విజ్ఞాన కేంద్రాల ద్వారా 1044 మందికి తోడ్పాటును అందిస్తున్నాము.
- రాజ్యాంగ విలువలను బాల్యం నుండే పెంపొందించేందుకు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా 82 పాఠశాలల్లో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి వారికి బహుమతులు అందజేయడం జరిగింది. అదేవిధంగా రాజ్యాంగ ప్రవేశికలోని పదాలతో కూడిన ఫొటో ఎగ్జిబిషన్‌ను 21 పాఠశాలల్లో ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమంలో 5000 మంది పాల్గొన్నారు.
- జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన స్వచ్ఛతా హీసేవా కార్యక్రమంలో డిబిఆర్‌సి భాగస్వామ్యం ద్వారా పాల్గొన్న 5000 మందికి అవగాహన కల్పించారు.

## యువత

- యువతీ, యువకులకు విద్య, ఉద్యోగ, ఉపాధి మరియు నైపుణ్యాభి వృద్ధి తదితర అంశాలపై అవగాహన కల్పించేందుకు 6 జిల్లాల్లో నిర్వహించిన సదస్సులలో 370 మంది పాల్గొన్నారు.
- రాష్ట్రం లోని వివిధ నైపుణ్యాభివృద్ధి సంస్థల సహకారంతో 482 మందికి శిక్షణ ఇప్పించేందుకు తోడ్పాటు అందజేయడమైనది.

# సాధించిన ఫలితాలు @ 2024

DBRC
Dalit Bahujan Resource Centre

AADHAAR

ఆధార్ కార్డులు
పొందిన వేస్ట్ పిక్కర్లు
**464**



కౌలు రైతు కార్డులు (సిసిఆర్‌సి)
పొందిన కౌలు రైతులు
**368**

India LABOURLINE 1-800-833-9020

- నమోదైన కేసుల సంఖ్య: **611**
- పరిష్కారం అయినవి: **204**
- బాధితులకు అందిన వేతనం, నష్టపరిహారం: రూ॥ **21,60,069**

చేపలు పట్టుకునేందుకు
లైసెన్సులు పొందిన
మత్స్యకారులు **78**



వేస్ట్ పిక్కర్లకు పంపిణీ చేసిన
బల్లబండ్లు **250**



ఇళ్ళు మరియు
ఇళ్ళ స్థలాలు పొందిన
మహిళలు **397**

విద్య మా హక్కు
సర్వ శిక్షా అభియాన్
అందరూ చదవాలి-అందరూ ఎదగాలి

స్కూల్ అడ్మిషన్లు
పొందిన బాల, బాలికలు
**374**

KVK Krishi Vigyan Kendra

కె.వి.కె. ద్వారా విత్తనాలు,
యంత్రాలు, పెరటి కోళ్లు, నారు,
పండ్ల మొక్కలు పొందిన రైతులు
**260**

ప్రధానమంత్రి జన
ఆరోగ్య పథకానికి నమోదు
చేసుకున్నవారు **1023**

e-Shram Shramev Jayate

ఈ-శ్రమ్ కార్డులు
పొందినవారు **1678**

प्रधानमंत्री सुरक्षा बीमा योजना (PMSBY)

ప్రధానమంత్రి సురక్ష
బీమా పథకానికి నమోదు
చేసుకున్నవారు **159**

పాన్ కార్డులు
పొందినవారు
**170**

Pradhan Mantri Jeevan Jyoti Bima Yojana

ప్రధానమంత్రి జీవనజ్యోతి
బీమా యోజన పథకంలో
(PMJJBY) నమోదు
అయినవారు **142**

पोस्टाफीस्‌लో సేవింగ్స్
బ్యాంక్ పొదుపు ఖాతాలు
ప్రారంభించినవారు **120**

ప్రధానమంత్రి జన్‌ధన్
యోజన ద్వారా బ్యాంకు
ఖాతా ప్రారంభించినవారు
**140**

ABHA कार्ड

ఆయుష్మాన్ భారత్
హెల్త్ కార్డులు
పొందినవారు **299**





నైపుణ్య శిక్షణ పొందిన
నిరుద్యోగ యువతీ,
యువకులు **482**




చెత్త సేకరణ కేంద్రం ద్వారా
ఆదాయాన్ని పెంచుకున్న
వేస్ట్ పిక్కర్ల కుటుంబాలు
**422**



ప్రభుత్వ పథకాల ద్వారా
లబ్ది పొందిన మహిళలు
**1578**



వ్యవసాయాభివృద్ధి
పథకాల ద్వారా
లబ్ది పొందిన రైతులు
**2033**

